ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
జగిత్యాల
జిల్లా వార్తలు
5★★
గురువారం 12 జూన్ 2025

మంత్రి అడ్లూరికి ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖల కేటాయింపు

● ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్ 7

చదువు'కొనే'దెలా..!

● తడిసి మోపెడవుతున్న స్కూల్ ఫీజులు సామాన్యులకు భారంగా ప్రైవేటు విద్య

● ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కరువు

● నేడు పాఠశాలలు పునఃప్రారంభం



జగిత్యాల అగ్రికల్చర్, జూన్ 11(ఆంధ్రజ్యోతి): జూన్ నెల వచ్చిం దంటే పేద, మధ్యతరగతి ప్రజల గుండె గుబేల్‌మంటుంది. పిల్లల ఫీజులు, పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్స్, బూట్లు, టై, బెల్ట్, బ్యాగుల కొనుగోలు కోసం వేలల్లో ఖర్చు చేయాల్సి రావడంతో తల్లితండ్రులపై ఆర్థికంగా భారం పడుతోంది. ఫీజుల పై ప్రభుత్వ నియంత్రణ లేకపోవ డంతో పలు ప్రైవే ట్, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు ఇష్టారా జ్యంగా వ్యవహరిస్తున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి. ప్రతి సంవత్సరం ఫీజులు పెంచుకుంటూ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ముక్కుపిండి ఫీజు లు వసూలు చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా ప్రభు త్వంగాని, విద్యాశాఖ అధికారులు గాని చర్యలు తీసు కోవడం లేదని పలువురు తల్లిదండ్రులు ఆరోపిస్తు న్నారు. జిల్లాలోని కొన్ని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాల ల యాజమాన్యాలు స్కూళ్లలోనే ప్రత్యేక కౌంటర్ తెరచి పుస్తకాలు, నోట్‌బుక్కులు విక్రయిస్తున్నాయి. యూనిఫాంలు సైతం కేవలం వారు సూచించిన షాపుల్లోనే అందుబాటులో ఉంటు న్నాయని పలువు రు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశా లల్లో నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు, నోట్‌బుక్‌లు విక్రయిస్తే తక్షణమే పాఠశాలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు.

● నామమాత్రంగా బడిబాట

ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠ శాలల్లో మెరుగైన, నాణ్యమైన విద్యను అందిం చాలనే ఉద్దేశ్యంతో సర్కారు బడుల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రభుత్వం బడిబాట కార్యక్ర మాన్ని ప్రారంభించింది. అయితే చాలాచోట్ల నామ మాత్రంగానే కార్యక్రమాల నిర్వహణ జరిగిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారులు నిరం తరం పర్యవేక్షిస్తేనే బడిబాట ఆశించిన ఫలితాన్ని ఇస్తుందని పలువురు విద్యావేత్తలు అంటున్నారు.

● స్కావెంజర్లు లేక అవస్థలు

ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను మెరు గుపర్చాలనే లక్ష్యంతో గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం మన ఊరు మన బడి పథకానికి శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 274 ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేసింది. ఇందులో కొన్ని పూర్త వగా, మరికొన్ని పనులు పూర్తికాక విద్యార్థులకు ఇబ్బందికరంగా మారింది. దీనికి తోడు ప్రస్తుత కాం గ్రెస్ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలలను తెరపైకి తెచ్చి మన ఊరు మన బడిపై ఎలాంటి శ్రద్ధ వహించకపోవడంతో కొన్ని పాఠశాలల్లో పునాదులకే పనులు పరిమితమై విద్యార్థులకు తరగతి గదులు సైతం లేక ఇబ్బందికరంగా మారింది. దీంతో పాటు కొన్ని పాఠశాలల్లో విద్యార్థులకు సరిపడా మూ త్రశాలలు, మరుగుదొడ్లు లేవు. మధ్యాహ్న భోజనం పై సరియైన పర్యవేక్షణ లేకపోవడంతో నిర్వాహకు లు మెనూ పాటించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో పరిశు భ్రత, పాఠశాల నిర్వహణ..

- మిగతా 8లో

జిల్లాలో పాఠశాలలు, విద్యార్థుల వివరాలు

జిల్లాలో మొత్తం ప్రాథమిక పాఠశాలలు..
ప్రభుత్వం 518, ప్రైవేట్ 13 మొత్తం - 531
ప్రాథమికోన్నత పాఠశాలలు
ప్రభుత్వం- 90, ప్రైవేట్ 136 ..మొత్తం - 226
ఉన్నత పాఠశాలలు
ప్రభుత్వం- 236, ప్రైవేట్ 124 ..మొత్తం - 360
మొత్తం ప్రభుత్వ పాఠశాలలు -844
మొత్తం ప్రైవేట్ పాఠశాలలు -273
గత సంవత్సరం ప్రభుత్వ విద్యార్థులు - 39,958
ప్రైవేట్ విద్యార్థులు- 55,967
మొత్తం విద్యార్థులు- 95,925

రాహుల్‌గాంధీ ఆలోచనతోనే రాష్ట్రంలో కుల గణన

● మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



టౌన్‌హాలులో మాట్లాడుతున్న మంత్రి లక్ష్మణ్ కుమార్



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి అడ్లూరికి సన్మానం

జగిత్యాల, మే 11 (ఆంధ్రజ్యోతి): ఏఐసీసీ నేత రాహుల్‌గాంధీ ఆలోచన విధానంతోనే రాష్ట్రంలో బీసీ కుల గణన నిర్వహించి 42 శాతం రిజర్వేషన్ల అమలుకు కృషి జరుగు తోందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మంత్రిగా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం తొలిసారిగా బుధవారం జిల్లా కేంద్రానికి వచ్చిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ఘన స్వాగతం, సన్మానం లభించింది. మాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డి నేతృత్వంలో ఇందిరా భవన్ నుంచి మున్సిపల్ టౌన్ హాలు వరకు కార్యకర్తలు వాహన ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ టౌన్ హాలు వద్ద మంత్రి అడ్లూరిని గజమాలతో సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పాలిత రాష్ట్రంలో ఎందుకు ఎస్సీ వర్గీకరణ చేపట్టడం లేదని ప్రశ్నించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి, కోరుట్ల కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు, కొమిరెడ్డి కరంచంద్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో ఆదర్శం

దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు జరుగుతోందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి ఆయన వచ్చారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ మాకునూరి సంజయ్ కుమార్ పుష్పగుచ్ఛం అందించి మంత్రి లక్ష్మణ్ కుమార్‌కు స్వాగతం పలికారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో గజమాలతో మంత్రి అడ్లూరిని సత్కరించారు. ఆర్యవైశ్య సంఘ నాయకులు జ్ఞాపికను అందించారు. ఈసంద ర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడారు. జగిత్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాల, రోళ్లవాగు ప్రాజెక్టులకు తన వంతుగా సంపూర్ణ సహకా రాలను అందిస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్లు అడు వాల జ్యోతి లక్ష్మణ్, గోలి శ్రీనివాస్, గిరి నాగభూషణం పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

మల్యాల, జూన్ 11(ఆంధ్రజ్యోతి): మల్యాలలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఈ విద్యాసంవత్సరం నుంచి ప్రారంభం కానున్న ఇంటర్‌మీడియట్‌లో కంప్యూటర్ సైన్స్, ఇంగ్లీష్ బోధించడం కోసం అతిథి అధ్యాపకుల నియామకంకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రత్యేక అధికారి స్రవంతి తెలిపారు. కంప్యూటర్ సైన్స్ కోసం బీఈ, బి.టెక్(సీఎస్ఈ లేదా ఐటీ), ఎంసీఏ, ఎంఎస్‌సీ(కంప్యూటర్, ఎంఎస్,ఐటీ. ఎంఎస్), ఇంగ్లీష్ బోధించుటకు ఎం.ఏ ఇంగ్లీష్, బీఈడీ అర్హత గల వారు ఈ నెల 14లోపు కస్తూర్బా విద్యాలయంలో అందించాలని సూచించారు.

'ప్రజల సంక్షేమమే కేసీఆర్ ధ్యేయం'

జగిత్యాల, జూన్ 11(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే మాజీ సీఎం కేసీఆర్ ధ్యేయం అని బీఆర్‌ఎస్ పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, జడ్పీ మాజీ ఛైర్‌పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. కాళేశ్వరం కమిషన్ విచారణ కోసం బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ హాజరవుతున్న సందర్భంగా కేసీఆర్‌కు మద్దతుగా జిల్లా నుంచి భారీగా బీఆర్‌ఎస్ నేతలు హైదరాబాద్‌కు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన ఆయన తపన అంతా తెలంగాణ సమాజం, ప్రజల కోసమేనని అన్నారు. తెలంగాణ సమాజం కేసీఆర్‌కు ఎల్లవేళలా అండగా ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రపంచ దృష్టికి ఆకర్షించిన ఎత్తిపోతల ప్రాజెక్టయిన కాళేశ్వరంపై రాష్ట్ర ప్రభుత్వం అసత్యప్రచారాలు చేస్తుందని విమర్శించారు. రానున్న రోజుల్లో ప్రభుత్వానికి ప్రజలే సమాధానం చెప్తారన్నారు. హైదరాబాద్‌కు తరలివెళ్లిన వారిలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ ఛైర్మెన్ లోక బాపు రెడ్డి, మాజీ జడ్పీ ఛైర్మెన్ దావ వసంత, మాజీ హెచ్‌సీఏ సభ్యులు దావ సురేష్ తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలి



మున్సిపల్ కమిషనర్‌కు సూచనలు చేస్తున్న అడిషనల్ కలెక్టర్ లత

మెట్‌పల్లిటౌన్, జూన్ 11(ఆంధ్రజ్యోతి): సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించేలా చూడాలని మున్సిపల్ ప్రత్యేక అధికారి, అడిషనల్ కలెక్టర్ బీఎస్ లత అధికారులను ఆదేశించారు. మెట్‌పల్లి పట్టణంలోని 8,19వ వార్డులలో చేపడుతున్న అభివృద్ధి,సీసీ రోడ్డు పనులను బుధవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి పనులను నిత్యం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. సీసీ రోడ్డు నిర్మాణాల్లో నాణ్యత లోపించకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మోహన్, డీఈ సత్యనారాయణ, ఏఈ తిరుపతి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రత్నాకర్, ముజీబ్ పాల్గొన్నారు.

●ఇబ్రహీంపట్నం: మండలంలోని వర్షకొండ గ్రామంలో నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సును అదనపు కలెక్టర్ బీఎస్ లత బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో రైతులకు గల భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని రైతులు తమకు సంబంధించిన సమస్యలను అర్జీ పెట్టుకుంటే తొందరగా పరిష్కారం దొరుకుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వరప్రసాద్, రెవెన్యూ సిబ్బంది,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న కలెక్టర్ సత్యప్రసాద్

ధర్మపురి, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. ధర్మపురి మండలంలోని దొంతాపూర్ గ్రామంలో జిల్లా మహిళా అభివృద్ధి-శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమ్మ మాట-అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్యప్రససాద్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లల నమోదులు పెంచడం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. పిల్లల నమోదులు పెంచడం, పిల్లల ప్రీ స్కూల్ హాజరును పెంచడం అమ్మ మాట-అంగన్‌వాడీ బడి బాట కార్యక్రమం లక్ష్యమని ఆయన అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రైవేట్ బడులకు దీటుగా పూర్వ ప్రాథమిక విద్య బలోపేతం కోసం ప్రత్యేకమైన సిలబసును రూపొందించినట్లు ఆయన పేర్కొన్నారు. ఆట పాటలతో కూడుకున్న విద్యను పిల్లలకు అందించి, పిల్లల్లో సృజనాత్మకను ప్రోత్సహించడం జరుగుతుందని ఆయన అన్నారు. అంగన్‌వాడి కేంద్రాల్లో పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా యూనిఫామ్స్, ఆట వస్తువులు, మ్యాట్లు, ప్రియదర్శిని పుస్తకాలు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలతో పాటు తాగు నీరు, మరుగుదొడ్లు, విద్యుత్ లాంటి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందని ఆయన అన్నారు. పిల్లలకు అమ్మ ఒడి తరువాత అంగన్‌వాడీ బడి తరువాత ఒడిగా ఉంటుందని ఆయన తెలిపారు. మెరుగైన సేవలను అంగన్‌వాడీ కేంద్రం ద్వారా అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమకు దగ్గరగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలను చేర్పించి సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన బడి గంటను ఆయన ప్రారంభించి గంట కొట్టారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్‌డీవో మధుసూధన్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి డాక్టర్ బోనగిరి నరేష్, సీడీపీవో వాణిశ్రీ, సూపర్‌వైజర్లు పవిత్ర, లత, అంగన్‌వాడి టీచర్లు, ఆయాలు, తల్లిదండ్రులు, పిల్లలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా గిరి ప్రదక్షిణ



కిషన్‌రావుపేటలో గిరి ప్రదక్షిణ చేస్తున్న భక్తులు

వెల్గటూర్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కిషన్‌రావుపేట గ్రామ శివారులో గల శ్రీ నాగపల్లి లక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా బుధవారం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ప్రత్యేక పూజల అనంతరం స్వామి వారి ఉత్సవ విగ్రహాలను అందంగా అలంకరించి శావపై నిలిపి అంగరంగ వైభవంగా గిరి ప్రదక్షిణ నిర్వహించారు. కిషన్‌రావుపేట, పరిసర గ్రామాల భక్తులు స్వామి వారి గోవింద నామాలు జపిస్తూ, స్వామి వారిని భక్తితో కొలుస్తూ గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

'గ్రామ పంచాయతీ ట్రాక్టర్ల నిర్వహణ సాధ్యం కాదు'



ఎంపీడీవోకు ట్రాక్టర్ తాళం చెవులు అందజేస్తున్న కార్యదర్శులు

మల్లాపూర్, జూన్, 11 (ఆంధ్రజ్యోతి): తమ వేతనంలో నుంచి గ్రామపంచాయతీ ట్రాక్టర్లకు అవసరం అయ్యే డీజిల్ బిల్లులు పెట్టుకొని నిర్వహించలేమని, బుధవారం మండలంలోని ఆయా గ్రామాల్లోని పంచాతీయ కార్యదర్శులు మల్లాపూర్ ఎంపీడీవో కార్యాలయంలోని ఎంపీవోకు ట్రాక్టర్ వాహనాల తాళం చెవులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీ కార్యదర్శులు జేఏసీ కార్యాచరణలో భాగంగా ఎమ్‌పీవో జగదీష్‌ను కలిశారు. గ్రామ పంచాయతీ నిర్వహణ శానిటేషన్, ఎలక్ట్రిక్, ట్రాక్టర్ డీజిలు తదితర బిల్లులు పెట్టుకున్నప్పటికి ప్రభుత్వం నేటికి అందకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలి

-జిల్లా విద్యాధికారి రాము



బడి బాట కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా విద్యాధికారి రాము

ధర్మపురి, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలని జిల్లా విద్యాధికారి రాము అన్నారు. ధర్మపురి మండలంలోని పెద్దనక్కలపేట జడ్పీహెచ్‌ఎస్, కమలాపూర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో ఆయన బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రాము మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విద్యాబోధన, అనుభవజ్ఞులైన టీచర్లు నాణ్యమైన విద్యను అందిస్తారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు ఆయన వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా పాఠ్య పుస్తకాలు, రెండు జతల యూనిఫామ్స్, నోట్ బుక్స్ అందిస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కమలాపూర్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు నునావత్ రాజేష్ తమ ముగ్గురు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి ఎంఈవో సీతాలక్ష్మి, హెచ్‌ఎంలు గాదె శ్రీనివాస్, మ్యాన పవన్‌కుమార్, ఆసిఫ్, రాజేష్, ప్రీతి, సంపూర్ణ, వెంకటవ్వ, కుమ్మరి తిరుపతి, రవి, నరేష్, అనిల్, రాజన్న, ప్రసాద్, సీఆర్‌పీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'సేవాదళ్ కార్యకర్తలను విస్మరించిన వారిపై చర్య తీసుకోవాలి'

జగిత్యాల, జూన్ 11(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర, జిల్లా పదాధికారులను పార్టీ కార్యక్రమాల్లో విస్మరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి బోగోజి ముఖేష్ ఖన్నా పీసీసీ రాష్ట్ర కమిటీతో పాటు, సేవాదళ్ రాష్ట్ర కమిటీకి విజ్ఞప్తి చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని స్థానిక ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు అభినందన సభను పార్టీ పక్షాన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త మోహన్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర, జిల్లా బాధ్యులను విస్మరించారని ముఖేష్ ఆరోపించారు. కనీసం వేదికపైకి ఆహ్వానించకపోగా, మాట్లాడేందుకు సైతం అవకాశం కల్పించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

రాజన్న ఆలయ అభివృద్ధిలో సొంత ఎజెండా లేదు

● ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



అభినవ విద్యాతీర్థ సదనం నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ కల్చరల్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధిలో తన సొంత ఎజెండా అంటూ ఏమీ లేదని, శృంగేరీ పీఠాధిపతుల సలహాలు సూచనల మేరకే ఆలయాభివృద్ధి జరుగుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలోని శంకరమఠం వెనుక భాగంలో అనువంశిక అర్చకట్రస్ట్, బ్రహ్మణ నిత్యాన్నసత్రం వారి ఆధ్వర్యంలో అభినవ విద్యాతీర్థ సదనము నిర్మాణం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాజన్న క్షేత్రంలో సామాజిక సేవలో బ్రహ్మణుల కోసం ఒక వసతిగృహం ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని కొనియాడారు. బ్రహ్మణ వసతి గృహ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.10 లక్షల మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. రాజన్న ఆలయ అభివృద్ధి కోసం శృంగేరి పీఠాధిపతుల సలహాలు సూచనల మేరకే ముందుకు సాగుతున్నామని అన్నారు. అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసకుని ఆలయాభివృద్ధికి ముందుకు సాగుతామన్నారు. ఇప్పటివరకు ప్రభుత్వం రాజన్న ఆలయ అభివృద్ధికి రూ.150 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. ఆలయ అభివృద్ధిపై త్వరలోనే పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అందరికీ వివరిస్తామని తెలిపారు. గతంలో ఆలయ చైర్మన్‌గా చేయడం, ప్రస్తుతం ఆలయ అభివృద్ధి చేయడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు. ఆలయంలో అడుగు పెట్టడగానే ఒక ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడేలా అభివృద్ధి చేసుకుందామని వివరించారు. అఖిలపక్షంతో పాటుగా ప్రతిఒక్కరి సలహాలు, సూచనలు తీసుకుని ముందుకు సాగుతామని, రాజకీయాలకు అతీతంగా అందరం కలిసికట్టుగా రాజన్న ఆలయ అభివృద్ధిని చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మణ నిత్యాన్నదాన సత్రం గౌరవఅధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, మధు రాదకిషన్, ఈశ్వరగారి నరహరిశర్మ, బుడంగారి మహేష్, పురాణం రాము, మామిడిపల్లి వెంకటేశం, చంద్రగిర శరత్, గోపన్నగారి చందు, నమిలికొండ ఉమేష్ తదితరులు ఉన్నారు.

మానాల ఘాట్ రోడ్డులో టిప్పర్ బోల్తా



ఘాట్‌రోడ్డులో బోల్తా పడ్డ టిప్పర్

రుద్రంగి, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : రుద్రంగి మండలం మానాల ఘాట్ రోడ్డులో కంకరతో వెళ్తున్న టిప్పర్ బుధవారం ప్రమాదవశాత్తు బోల్తా పడింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మానాల నుంచి రుద్రంగికి టిఎస్ 16 విబి 0789 నంబర్‌గల టిప్పర్ కంకర లోడ్‌తో వస్తుండగా రుద్రంగి మండలకేంద్రం శివారులోని మానాల ఘాట్ రోడ్డులో బ్రెక్‌లు ఫెయిల్ కావడంతో అదుపుతప్పి బోల్తాపడినట్లు తెలిపారు. ఈ ప్రమాదంతో డ్రైవర్ బుజ్జి స్వల్పగాయాలతో బయటపడ్డాడు. చికిత్స నిమిత్తం బీమ్‌నగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి డ్రైవర్‌ను తరలించినట్లు తెలిపారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ల అప్పగింత

కరీంనగర్ క్రైం, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ రూరల్, కొత్తపల్లి మండలాల్లో సెల్‌ఫోన్‌లు పోగొట్టుకున్న బాధితులకు కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్‌రెడ్డి బుధవారం అప్పగించారు. హుస్నాబాద్‌కు చెందిన పెండోత లక్ష్మీ, కరీంనగర్ భగత్ నగర్‌కు చెందిన వంశీకృష్ణ, కొత్తపల్లికి చెందిన కనుకం దామోదర్ సెల్‌ఫోన్‌లు పోగొట్టుకొని రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఈఐఆర్ ద్వారా ఫోన్‌లను గుర్తించిన పోలీసులు వాటిని రికవరీ చేశారు. ఫోన్‌లను ట్రేస్ చేయడంలో కృషిచేసిన కానిస్టేబుల్ విశ్వతేజను సీఐ అభినందించారు.

మగ్గిపోతున్న బాల్యం



ప్రచారానికి పరిమితమైన బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన చట్టం

ఇటుకబట్టీలు, రెస్టారెంట్, హోటళ్లలో వెట్టిచాకిరి

పేదరికంతో ఉజ్వల భవిష్యత్ నాశనం




పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ క్రైం, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): పేదరికంలో మగ్గుతున్న కొన్ని కుటుంబాల్లో పిల్లల భవిష్యత్ అంధకారమవుతోంది. కుటుంబ పోషణ భారమవడం, చదివించడానికి తగిన ఆర్థికస్థోమత లేక పోవడంతో బడికి పంపాల్సిన పిల్లలను పనిలోకి పంపుతున్నారు. మరికొన్ని సంఘటనల్లో తల్లిదండ్రులు లేక అనాథలుగా మారిన పిల్లలు విధిలేని పరిస్థి తుల్లో బాలకార్మికులుగా మారుతున్నారు. హోటళ్లు, బార్‌లు, రెస్టారెంట్లు, మెకానిక్ షెడ్‌లు, ఇటుకబట్టీలు, స్టోన్‌క్రషర్, గ్రానైట్ క్వారీలు వంటి సంస్థల్లో బాలకార్మికులుగా పని చేస్తున్నారు. ఇటువంటి పిల్లల కు మంచి భవిష్యత్ అందించాలని ప్రభుత్వాలు చట్టాలను రూపొందించినా అమలుకు నోచుకోవడం లేదు. 18 ఏళ్లలోపు వయస్సు కలిగిన బాలబాలికలను పనిలో పెట్టుకోకూడదు. 15 నుంచి 18 ఏళ్ల వయస్సు పిల్లలను కొన్ని ప్రదేశాల్లో పనిచేసుకోవచ్చని, ప్రమాదకరమైన పనులు చేయకూడదని బాలలు, కౌమార దశ కార్మిక నిషేధం, నియంత్రణ చట్టం-2016 చెబుతున్నది.

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన చట్టం ప్రచారానికే పరిమితమైందని, కేవలం ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం జూన్ 12న మాత్రమే సమావేశాలు ఏర్పాటు చేసి అనంతరం విస్మరిస్తున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఒక వేల బాలకార్మికులుగా పనిచేస్తూ అధికారుల తనిఖీల్లో పట్టుబడితే రూ.25 వేల రూపాయల చొప్పున ఆ సంస్థల యజమానులకు జరిమానా, జైలు శిక్ష విధించేలా చట్టంలో పొందుపరిచారు. జరిమానా రూపంలో వచ్చిన డబ్బులను ఆ బాలుడి పేరిట ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసేలా పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా హోటళ్లు, బార్‌లు, రెస్టారెంట్లు, మెకానిక్ షెడ్‌లు, ఇటుకబట్టీలు, స్టోన్‌క్రషర్, గ్రానైట్ క్వారీలు వంటి సంస్థల్లో బాల కార్మికులు పనిచేస్తున్నారు. 2025 జనవరి నుంచి ఇప్పటి వరకు కరీంనగర్‌లోని చైల్డ్ హెల్ప్‌లైన్ సంస్థ- 1098 నిర్వహించిన తనిఖీల్లో 41 మంది, కార్మికశాఖ మరో 31 మంది బాలకార్మికులను గుర్తించారు. విచారణ చేపట్టి సదరు సంస్థల యజమానులకు జరిమానా విధించారు. గుర్తించిన బాలకార్మికుల్లో స్థానికులతోపాటు ఒరిస్సా, కేరళ, బీహార్ రాష్ట్రాలకు చెందినవారు ఉన్నారు. కొందరు అనాథలను కరీంనగర్‌లోని ఓపెన్ షెల్టర్‌హోంలో, హాస్టల్‌లో చేర్పించారు. మిగతావారిని బడిలో చేర్పించారు. ఇంకొందరిని కౌన్సెలింగ్ అనంతరం తల్లిదండ్రులకు అప్పగించారు.

● పోస్టర్ ఆవిష్కరణ

ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కార్మికశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన పోస్టర్‌ను కలెక్టర్ పమేలా సత్పతి బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్మికశాఖ డిప్యూటీ కమిషనర్ ప్రసాద్, సహాయ కమిషనర్ వెంకట రమణ, ఏఎల్‌వో చక్రధర్‌రెడ్డి పాల్గొన్నారు.



బాల కార్మికులు కనిపిస్తే సమాచారం అందించాలి

ఆవుల సంపత్, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 కోఆర్డినేటర్



జిల్లాలో బాల కార్మికులు కనపడితే టోల్‌ఫ్రీ నంబరు 1098 లేదా 9490881098కు సమాచారం అందించాలి. 14 సంవత్సరాలకంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలను ఏ పనిలోనూ పెట్టుకోకూడదు. 15 నుంచి 18 ఏళ్ల వయస్సు పిల్లలను కొన్ని ప్రత్యేకమైన, ప్రమాదం కానీ పనులు చేయవచ్చు. పాఠశాలలో ఉన్న సమయంలో పిల్లలు పనిచేయరాదు. బాల, బాలికల ఉజ్వలమైన భవిష్యత్‌ను అడ్డుకునే హక్కు ఎవరికీ లేదు. అనాథ బాల కార్మికులను పాఠశాలల్లో చేర్పించి ఉచితంగా హాస్టల్ వసతి కల్పిస్తున్నాం.

రైస్ మిల్లుల్లో అధికారుల తనిఖీలు

మంథని, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సూరయ్యపల్లి శ్రీలక్ష్మి మాడ్రన్ రైస్‌మిల్లు, దానికి అనుబంధంగా ఉన్న గంగాపురిలోని సత్యసాయి పారాబాయిల్డ్ రైస్‌మిల్లుల్లో సివిల్‌సప్లై ఎన్‌ఫోర్సుమెంట్, టాస్క్‌ఫోర్స్, రెవెన్యూ అధికారులబృందం బుధవారం తనిఖీలు చేశారు. కమీషనర్ ఆదేశాల మేరకు 2025 మార్చి 28న సివిల్ సప్లైకి సంబంధించి 2022-23 సంవత్సరానికి సంబంధించిన ధాన్యం, బియ్యం నిల్వల, 2023-24సంవత్సరానికిగాను ఎఫ్‌సీఐకి సంబంధించిన ధాన్యం, బియ్య నిల్వలపై అధికారులు తనిఖీలు చేశారు. సూరయ్యపల్లిలోని శ్రీలక్ష్మి రైస్‌మిల్లులో తనిఖీ చేయగా నిల్వ ఉన్న ఎఫ్‌సీఐకి సంబంధించిన బియ్యం, ధాన్యం నిల్వలు తనిఖీచేశారు. నాటితనిఖీల్లో గంగాపురిలోని శ్రీసత్యసాయి రైస్‌మిల్లులో తనిఖీ చేయగా 41,365.27క్వింటాళ్ళ ధాన్యంకుగాను 9689.8 క్వింటాళ్ల మాత్రమే లెక్కలోకి వచ్చాయి. మిగితా 31675.47క్వింటాళ్ళ ధాన్యం తేడా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈతనిఖీలపై సదురుమిల్లుల యజమాని హైకోర్టును ఆశ్రయించడంతో హైకోర్టు ఆదేశాల మేరకు అధికారుల బృందం మిల్లుల్లో ఉన్న ధాన్యంనిల్వలపై మళ్లీతనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లోఅధికారుల బృందం పాల్గొంది.

మడేలేశ్వర స్వామి ఆలయంలో చోరీ

జగిత్యాల క్రైం, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : జిల్లాకేంద్రంలోని మంచినీళ్లబావి సమీపంలో ఉన్న మడేలేశ్వరస్వామి ఆలయంలో బుధవారం తెల్లవారుజామున చోరీ జరిగింది. గుర్తుతెలియని దొంగలు ఆలయ ప్రధానద్వారం తాళాలు పగులుగొట్టి గర్భగుడిలోకి చొరబడి అమ్మవారి మెడలో ఉన్న తులంనర బంగారం, 12తులాల వెండి ఆభరణాలు ఎత్తుకెళ్లారు. ఆలయ అధ్యక్షుడు దేవరాజం ఇచ్చిన ఫిర్యాదుమేరకు టౌన్ ఎస్సై మన్మధరావు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఇరిగేషన్ ఈఈ శ్రీధర్ అరెస్టు

● కరీంనగర్‌లో అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు ● హైదరాబాద్‌కు తరలింపు

● 5 బృందాలతో బంధువుల ఇళ్లు, కార్యాలయాల్లో సోదాలు ● పలు కీలక పత్రాలు, బ్యాంక్ డాక్యుమెంట్లు సీజ్



ఈఈ శ్రీధర్ బంధువుల ఇంటిలో తనిఖీలు చేపడుతున్న ఏసీబీ అధికారులు

కరీంనగర్ క్రైం, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): నీటిపారుదలశాఖ ఈఈ నూనె శ్రీధర్‌ను ఏసీబీ అధికారులు బుధవారం కరీంనగర్‌లోని ఆయన నివాసంలో అరెస్టు చేశారు. శ్రీధర్ కాళేశ్వరం ప్రాజెక్టు చొప్పదండి-8 డివిజన్‌లో ఈఈగా పనిచేస్తున్నారు. ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయని శ్రీధర్‌పై హైదరాబాద్‌లో కేసు నమోదు చేశారు. ఇందులో భాగంగా మంగళవారం అర్ధరాత్రి కరీంనగర్‌కు చేరుకున్న అధికారులు ఫోన్ లొకేషన్ ఆధారంగా బుధవారం వేకువజామున ఇంటికి వెళ్లి అరెస్టుచేసి హైదరాబాద్‌కు తరలించినట్లు తెలిసింది. కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ ఏసీబీ డీఎస్పీల ఆధ్వర్యంలో ఐదుబృందాలు కరీంనగర్‌లోని శ్రీధర్ ఇంటిలోనూ, భాగ్యనగర్‌లో ఉంటున్న అతడి మామ, డిగ్రీకళాశాల రిటైర్డ్‌ప్రిన్సిపాల్ ఉప్పు అంజయ్య ఇంటిలోనూ, చొప్పదండిలోని కాళేశ్వరం ప్రాజెక్టు-8 డివిజన్ కార్యాలయంలోనూ, మరి కొన్ని చోట్ల సోదాలు నిర్వహించారు. సోదాల్లో శ్రీధర్ ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన పలు డాక్యుమెంట్లు, ఇతర కీలకపత్రాలతోపాటు కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన కొన్ని ఫైళ్లు సీజ్ చేసినట్లు తెలిసింది. ఇక్కడి అధికారులు మాత్రం కేసుకు సంబంధించిన వివరాలను చెప్పలేదు. హైదరాబాద్ అధికారులు వెల్లడిస్తారని తెలిపారు.

● 2016లో ఈఈగా పదోన్నతిపై చొప్పదండికి

వరంగల్‌జిల్లా వెంకటాపూర్ గ్రామానికి చెందిన శ్రీధర్ ఎస్‌ఆర్ ఎస్పీ ప్రాజెక్టులో భాగంగా ఎల్‌ఎండీలో గేజింగ్ డిపార్ట్‌మెంట్‌లో డీఈగా పనిచేశారు. 2016లో ఈఈగా పదోన్నతిపై చొప్పదండి-8 డివిజన్‌కు బదిలీ అయ్యారు. అప్పటినుంచి చొప్పదండిలోనే కాళేశ్వరం ప్రాజెక్టు ఈఈగా విధులు నిర్వహిస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభమైన వెంటనే ఎస్‌ఆర్‌ఎస్పీ ప్రాజెక్టు గేజింగ్ డిపార్ట్‌మెంట్‌తోపాటు మరికొన్ని డిపార్ట్‌మెంట్‌ల ఉద్యోగులను కాళేశ్వరం ప్రాజెక్టుకు బదిలీ చేశారు. అప్పటినుంచి చొప్పదండి డివిజన్ ఈఈగా పని చేస్తున్న శ్రీధర్‌పై అనేక ఆరోపణలు వచ్చాయి. ఈ ఆరోపణలపై విచారణ జరిపిన ఏసీబీ అధికారులు చాలాకాలంగా అతడి కదలికలపై నిఘాపెట్టినట్లు తెలిసింది. ప్రస్తుతం ఏసీబీ అదుపులో ఉన్న ఈఈ శ్రీధర్‌ను హైదరాబాద్ కార్యాలయంలో విచారిస్తున్నారు. విచారణలో వెల్లడైన సమాచారంతో కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన మరికొందరు అధికారులపై దాడులు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

● నెలరోజుల్లో ఇద్దరు ఈఈల అరెస్టు

నీటిపారుదల శాఖలో ఉమ్మడి జిల్లాలో పనిచేస్తున్న ఇద్దరు ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్(ఈఈ)లను నెల రోజుల వ్యవధిలో ఏసీబీ అధి కారులు అరెస్టు చేశారు. రాజన్న సిరిసిల్లజిల్లా నీటిపారుదలశాఖ ఈఈ ఎర్రంరెడ్డి అమరేందర్‌రెడ్డి మే9న ఒకకాంట్రాక్టర్ వద్ద 60వేల రూపాయలు లంచం డబ్బులు తీసుకుంటుండగా కరీంనగర్‌లో ఏసీబీఅధికారులు అరెస్టుచేసి కటకటాల్లోకి తరలించారు.

తాజాగా బుధవారం అదేశాఖకు చెందిన ఈఈ నూనె శ్రీధర్‌ను ఆదాయానికి మించి ఆస్తుల కేసులో కరీంనగర్‌లోని స్వగృహంలో అరెస్టు చేశారు.

బీరన్న ఆలయం ఎదుట ఆందోళన

హుజూరాబాద్‌రూరల్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బీరన్న ఆలయం ఎదుట బుధవారం యాదవకులస్థులు ఆందోళనకు దిగారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీరన్న ఉత్సవాలను జరుపుకుందా మంటే కురుమ కులస్తులు అడ్డుపడుతున్నారని ఆరోపించారు. కాగా గ్రామంలో శిథిలావస్థలో ఉన్న బీరన్నఆలయాన్ని పునఃనిర్మించామని, విగ్రహప్రతి ష్ఠాపన జరగకుండా ఉత్సవాలు జరపకూడదని కురుమ కులస్తులు పేర్కొంటున్నారు. ఈ విషయంపై రెండుకులాల వారు పోలీసులను ఆశ్రయించారు. వేదపండితులు సూచనల మేరకు ఉత్సవాలను జరుపుకోవాలని సూచించారు.



ఆలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న యాదవ కులస్థులు

చికిత్స పొందుతూ గుర్తుతెలియని మహిళ మృతి

ఫైటింక్లయిన్‌కాలనీ, జూన 11 (ఆంధ్రజ్యోతి): గోదావరిఖని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్సపొందుతూ గుర్తుతెలియని మహిళ బుధవారం మృతిచెందింది. ఆరు రోజుల క్రితం గోదావరి నది సమీపంలో అపస్మారక స్థితిలోపడిఉన్న మహిళను పోలీసులు ఆసుపత్రిలో చేర్చారు. చికిత్స పొందుతూ బుధవారం సదరు మహిళ మృతిచెందింది. ఆచూకీ లేని కారణంగామహిళ మృతదేహాన్ని పోలీసులుమార్చురీలో భద్ర పరిచారు.

మస్కట్‌లో ఉరేసుకుని చందుర్తివాసి ఆత్మహత్య



గణేష్ (ఫైల్)

చందుర్తి, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): ఉన్న ఊరిలో ఉపాధి కరువై మస్కట్ వెళ్లిన ఓ యువకుడు అక్కడ అప్పుల బాధతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గ్రామస్థులకథనం ప్రకారం... మండల కేంద్రానికి చెందిన కత్తి గణేష్(24)అనే యువకుడు మస్కట్ వెళ్లి వస్తున్నాడు. రెండు నెలల క్రితం చందుర్తికి వచ్చి మస్కట్ వెళ్లిన గణేష్ రూమ్‌లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు మిత్రులు ఫోన్‌ద్వారా బంధువులకు సమాచారం ఇచ్చారు. మృతుడి తల్లిదండ్రులు లక్ష్మి-మల్లేశం గతంలోనే అనారోగ్యంతో మృతిచెందారు.

సంపన్న రైతు దేశానికి గర్వకారణం



మాట్లాడుతున్న జాతీయ మాంసకృతుల విభాగ డైరెక్టర్ డాక్టర్ బాబుదే

పాలకుర్తి, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): సంపన్న రైతు దేశానికి గర్వకారణం అని ఐసీఏఆర్, ఎన్‌ఎంఆర్ఐ డైరెక్టర్ డాక్టర్ ఎస్‌బీ బాబుదే పేర్కొన్నారు. పాలకుర్తి మండలం కుక్కల గూడూరు గ్రామ పంచాయతీ ఆవరణలో బుధవారం రైతులకు కేవీకే రామగిరి ఖిల్లా శాస్త్రవేత్తల బృందం వ్యవసాయ, అనుబంధ రంగాలపై అవగాహన కల్పించారు. పంట ఉత్పత్తి, నేలఆరోగ్యం, శాస్త్రీయవ్యవసాయ పద్ధతులు, సైన్స్‌ఆధారిత సలహాలు, వాతావరణ సూచనలు, పశు,మత్స్య, సాంకేతికతతో నడిచే వ్యవసాయ ప్రోత్సాహ పద్ధతులు, కేంద్ర సబ్సిడీవివరాలు, డిజిటల్ అగ్రికల్చర్ మిషన్, అగ్రిస్టాక్ (రైతు ఐడీలు), నమో డ్రోన్ దీదీ ద్వారా సాంకేతికతతో నడిచే వ్యవసాయంపై అవగాహణ కల్పించారు. కార్యక్రమంలో రామగుండం ఏఎంసీ చైర్మన్ గడ్డం తిరుపతి, ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ బస్వారెడ్డి, పౌల్ట్రీ డైరెక్టర్ డాక్టర్ కన్నకి, కెవికె హెడ్ డాక్టర్ ఎ. శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు.

వాగులను దోచేస్తున్నారు..

● అనుమతికి మించి ఇసుక తరలింపు ● పట్టించుకోని అధికారులు..



పదిర మానేరు వాగు నుంచి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లు

ఎల్లారెడ్డిపేట, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం ఇసుకను ఉచితంగా సరఫరా చేయాలనే నిర్ణయం అక్రమార్కులకు వరంలా మారింది. ఇదే అదనుగా తీసుకున్న వ్యాపారులు ఇసుక దందాకు తెరలేపారు. అధికారికంగా కొంత ఇసుకకు అనుమతులు తీసుకుని అనధికారికంగా పెద్దఎత్తున తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. సంబంధిత శాఖ అధికారుల పర్యవేక్షణా లోపం రాజకీయ నాయకుల అండతో ఇసుక వ్యాపారం జోరుగా సాగుతోంది. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతో పాటు గుండారం, సింగారం, రాచర్లబొప్పాపూర్, రాచర్లగొల్లపల్లి, రాచర్లతిమ్మాపూర్, అక్కపల్లి, దుమాల, బండలింగంపల్లి, సింగారం, వెంకటాపూర్, కోరుట్లపేట, తదితర గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు జరుగుతు న్నాయి. వీటితోపాటు స్థానిక అవసరాల కోసం పదిర, వెంకటాపూర్, రాగట్లపల్లి, నారాయణపూర్ గ్రామాల శివారులోని మానేరు వాగు వద్ద ఇసుకరీచ్‌లకు ప్రభుత్వం అనుమతులను జారీ చేసింది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుక తరలింపునకు రెవెన్యూ అధికారులు అనుమతి పత్రాలను అందిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇందిరమ్మ ఇళ్లకు సరఫరాచేయాల్సిన ఇసుకను అక్ర మార్కులు పక్కదారి పట్టిస్తున్నారు. పెద్దఎత్తున ట్రాక్టర్లతో ఇసుకను తరలిస్తున్నా.. సంబంధిత శాఖ అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.

● డీడీ డబ్బులు అధికారికి.

మండలంలోని పదిర, వెంకటాపూర్, రాగట్లపల్లి, నారాయణపూర్ గ్రామాల శివారులోని మానేరు వాగు నుంచి ఇసుకను తరలించేందుకు ప్రభుత్వం ఒక క్యూబిక్ మీటరుకు రూ.160 చొప్పున ఒక్కో ట్రాక్టర్‌కు రూ.480లు ప్రభుత్వానికి డీడీ రూపంలో చెల్లించాల్సి ఉంటుంది. ఇంటి నిర్మాణానికి సంబంధించిన పనుల పత్రాన్ని పంచాయతీ కార్యదర్శి జారీచేస్తే దానిని తహసీల్ కార్యాలయంలో సమర్పించాలి. ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వం డీడీ డబ్బులను మినహాయించింది. ప్రైవేటు అవసరాల కోసం ఒక రోజు ముందుగానే డబ్బులు చెల్లించిన డీడీతోపాటు ట్రాక్టర్ల నంబర్లు, డ్రైవర్ల ధ్రువీకరణ పత్రాలను అందించాలి. కానీ తహసీల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఓ అధికారి అంతా తానే అన్నట్లు వ్యవహరిస్తూ ఇసుక తరలింపునకు ఎన్ని ట్రాక్టర్లు నడుస్తున్నాయో లెక్కగట్టి ఆగ్రామాల ట్రాక్టర్‌సంఘం అధ్యక్షుల ద్వారా తనకు నేరుగా ఫోన్‌పే చేయించుకుంటున్నారనేఆరోపణలున్నాయి.

● గ్రామాభివృద్ధి పేరిట వసూళ్లు

పలు గ్రామాల శివారులోని మానేరు వాగు ఆ గ్రామస్థులకు కాసుల వర్షం కురిపిస్తోంది. కొందరు గ్రామాభివృద్ధి కమిటీ పేరిట వసూళ్ల పర్వానికి తెరదీశారు. గ్రామశివారులోని వాగువద్ద ప్రత్యేకంగా ఇద్దరు వ్యక్తులను నియమించారు. ఒక్కో ఇసుక ట్రిప్పుకు 100 రూపాయల చొప్పున వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం గుర్తించిన ఇసుకరీచ్‌ల గ్రామాల్లో ప్రతి రోజు 20 వేల నుంచి 25 వేల రూపాయల ఆదాయం సమకూరుతోంది. నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు, రైతులు కోరుతున్నారు.

● ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం..

- సుజాత, తహసీల్దార్, ఎల్లారెడ్డిపేట



మండలంలోని గ్రామాల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వ నిబంధనల మేరకు పదిర, వెంకటాపూర్, రాగట్లపల్లి, నారాయణపూర్ గ్రామాలతో పాటు లబ్ధిదారులకు అనువైన వాగుల నుంచి ఇసుకకు అనుమతులిస్తున్నాం. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ప్రభుత్వానికి డీడీ డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదు. ప్రైవేటు అవసరాలకోసం ఇసుకకు ఒక్కో ట్రిప్పుకు 480 రూపాయల డీడీ తీయాలి. నేరుగా డీడీ డబ్బులు తమ కార్యాలయంలోని అధికారికి చెల్లిస్తున్నారనే విషయం మా దృష్టికి రాలేదు. ట్రాక్టర్ సంఘం, గ్రామాభివృద్ధి కమిటీల పేరిట డబ్బులు వసూలు చేస్తే ఫిర్యాదు చేయాలి. విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం.

ద్విచక్రవాహనం ఢీ.. చికిత్స పొందుతూ మృతి



దశరథం (ఫైల్)

తంగళ్లపల్లి, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): తంగళ్లపల్లి మండలం జిల్లాల గ్రామానికి చెందిన కోడూరి దశరథం(59) చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. వివరాల్లోకి వెళితే... జిల్లెల గ్రామానికి చెందిన దశరథం నడుచుకుంటూ వెళ్తుండగా ద్విచక్ర వాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. పరిస్థితి విషమంగా ఉండడంతో కరీంనగర్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా బుధవారం మృతిచెందాడు. మృతుడి భార్య లక్ష్మి ఇచ్చినఫిర్యాదుమేరకు ద్విచక్ర వాహన దారుడు రామచంద్రపురం గ్రామానికి చెందిన గంధం పరుశురాములపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు.

ట్రైనీ ఎస్సైని సర్వీస్ నుంచి తొలగించాలి

సుభాష్‌నగర్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): సైదాపూర్ మండలంలో దళిత యువకుడిపై దాడి చేసిన ట్రైనీఎస్సై భార్గవ్‌ను సర్వీస్ నుంచి తొలగించాలని ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యకుడు కొంకటి శేఖర్ డిమాండ్ చేశారు. బుధవారం కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గతనెల సైదాపూర్ మండలం సోమారం గ్రామ శివారులో డ్రంకెన్‌డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు బత్తుల మహేందర్ ఆపారని, అదే సమయంలో అతడికి ఫోను రావడంతో మాట్లాడుతుండగా ట్రైనీ ఎస్సై భార్గవ్ కొట్టాడని ఆరోపించారు. ఈవీడియో సోషల్ మీడియాలో కూడా వైరల్ అయ్యిందన్నారు. ట్రైనీ ఎస్సైకి సహకరించిన కానిస్టేబుళ్లపైనా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో బౌత్ రాజేందర్‌రెడ్డి, పాక కుమార్, కల్వల రాజు, అరుణ్, మిసాగాల్ల సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.

రోళ్లవాగు ప్రాజెక్టును సందర్శించిన అటవీ అధికారులు



రోళ్లవాగు ప్రాజెక్టును పరిశీలిస్తున్న అటవీశాఖ అధికారులు

బీర్‌పూర్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): బీర్‌పూర్ మండలంలోని రోళ్ల వాగు ప్రాజెక్టును ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సువర్ణ, నిర్మల్ జోన్ అటవీ అధికారి శర్వానంద బుధవారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌తో కలిసి సందర్శించారు. అటవీ శాఖ అనుమతులు లేక పనులు నిలిచిపోయాయని రెండు రోజుల క్రితం జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్‌ఆఫ్‌ఫారెస్ట్ సువర్ణను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ విషయమై స్పందించిన ఆమె రోళ్ల వాగును పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోళ్ళవాగు ప్రాజెక్టును సందర్శించిన అధికారులు అటవీ శాఖ అనుమతితో పాటు పర్యావరణ అనుమతులు తప్పనిసరి అని తెలియజేశారన్నారు. కవ్వాల్ ఫారెస్టు దగ్గరగా ఉన్న రోళ్లవాగు ప్రాజెక్టులో 800ఎకరాలకుపైగా అటవీప్రాంతం ముంపునకు గురవు తున్న సందర్భంగా ఢిల్లీలో ఉన్న అటవీశాఖ కార్యాలయం నుంచి అను మతులు తప్పనిసరని అధికారులు తెలిపినట్లు వివరించారు. గతంలోనే నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్‌ను కలిస్తే సానుకూలంగా స్పందించి ఢిల్లీలో అటవీ పర్యావరణ శాఖ అనుమతులు వచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్‌వో రవి ప్రసాద్, ఇరిగేషన్ అధికారులు నారాయణ రెడ్డి, చక్రు నాయక్, నాయకులు నరేందర్, ప్రభాకర్, హరీష్, రైతులు తదితరులు ఉన్నారు.

14న ఉమ్మడి జిల్లా అండర్-19 క్రికెట్ జట్టు ఎంపిక

కరీంనగర్ స్పోర్ట్స్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): జిల్లాక్రికెట్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా అండర్-19 క్రికెట్ జట్టు ఎంపిక పోటీలను ఈనెల 14న నిర్వహించనున్నట్లు జిల్లా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఆగమరావు, మురళీధర్‌రావు బుధవారం ప్రక టనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని క్రికెట్ అసోసియేషన్ నెట్స్‌లో ఉద యం 8 గంటల నుంచి పోటీలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న తెలంగాణ అంతర్ జిల్లా క్రికెట్ పోటీల్లో పాల్గొనే ఉమ్మడి జిల్లా జట్టుకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. 01-09-2006 తర్వాత జన్మించినవారై ఉండాలని, జనన ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, పదోతరగతి మెమో, రెండు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో కేడీసీఏ నెట్స్‌లో హాజరుకావాలని సూచించారు.

సాహితీహృదిలో నిలువెత్తు రూపం

- హన్మాజీపేట నుంచి జ్ఞాన పీఠంపై 'సినారె'
- నేడు జ్ఞాన పీఠ అవార్డు గ్రహీత సినారె వర్ధంతి



(ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల)

అలుపెరుగని సాహితీ కృషీవలుడు, జ్ఞానపీఠ మెక్కిన డాక్టర్ సి నారాయణరెడ్డి భౌతికంగా లేక పోయినా ఆయన అక్షరం పలకరిస్తోంది. పాటలు మదిని తాకుతూనే ఉన్నాయి. సాహితీవేత్తలు, అభి మానులు, కవులు, రచయితలు, సినారెతో ఉన్న అను బంధాలను నెమరువేసుకుంటున్నారు. 'ఊపిరాడ లేదు... ఉక్కపోస్తుంది.. ఏసీ గదిలో.. కారణం తెలిసి పోయింది. కవిత రాయలేదు ఇవాలా... రాస్తూరాస్తూ పోతాను... సిర ఇంకిపోయే వరకు.. అంటూ 72ఏళ్లుగా కవిత్వాన్ని, 58ఏళ్లుగా ఆనాటి ఏకవీర చిత్రం నుంచి ఈనాటి అరుంధతి దాకా పాటలను అందిస్తూ..



హన్మాజీపేటలో సినారె ఇల్లు

'మాటకు దండం పెడతా... పాటకూ దండం పెడ తా... మాటను, పాటను నమ్మిన మనిషికీ దండం పెడతా...' అంటూ పాట, మాట నా రెండు కళ్లు.. అని చెప్పుకునే హన్మజిపేట ముద్దుబిడ్డ జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డాక్టర్ సి నారాయణరెడ్డి 87 వసంతాలు అడుగుపెట్టే క్రమంలోనే జూన్ 12, 2017 అక్షర శిఖ రమై నింగికెగిసి ఏడేళ్లు గడిచిపోయాయి. అక్షర శిఖ రం... విశ్వంభరుడు... గుబాళించే పాటలు ఎప్పుడూ సాహిత్య జీవనదిగా సాగిపోయిన సినారెకు గురు వారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో కవులు, రచయితలు, సాహితీ సంస్థలు సాహిత్య కార్యక్రమాలతో నివాళులు తెలపడానికి సిద్ధమయ్యారు. తాను తిరిగాడిన నేల రాజన్న సిరిసిల్ల జిల్లా జ్ఞాపకాల్లో మిగిలిపోగా.. మానే రు ఇసుక తిన్నెలు.. మూలవాగులో ప్రవహించిన పాటలను పాడుకుంటూనే ఉన్నారు.

ఎన్నో సత్కారాలు.. ఎన్నెన్నో అవార్డులు..

డాక్టర్ సి నారాయణరెడ్డి అందుకోని సత్కారాలు లేవు. పొందని అవార్డులు లేవు. అంతేకాకుండా సినా రె చేతుల మీదుగా ఎంతో మంది అవార్డులు అందుకో వాలని, సత్కరించుకోవాలని ఆరాట పడిన సందర్భా లు ఎన్నో ఉన్నాయి. ఉత్తర అమెరికాలో ఏడుసార్లు పర్యటించగా, తానా, ఆటా సంస్థల కార్యక్రమాలకు వెళ్లి వచ్చారు. సోవియట్ రష్యా, మలేషియా, మారిష స్‌లో కూడా సినారె అక్షర అడుగులు నడిచాయి. అత్యుత్తమైన జ్ఞానపీఠంపైకి నిలువెత్తు అక్షరమై నిలి చిన సినారె అందుకున్న అవార్డులు సత్కారాలు ఎన్నో ఉన్నాయి 1974లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు, రాజ్యలక్ష్మి అవార్డు, సోవియట్ ల్యాండ్ అవార్డు, మోహినిదాస్, కోమారన్, 1988లో అత్యున్నత జ్ఞాన పీఠ అవార్డును అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ సాహి త్య అకాడమీ పురస్కారం, భారతీయ భాషా పరిషత్ పురస్కారం, పద్మశ్రీ పురస్కారం, పద్మభూషణ్ పురస్కారం, ఉత్తమ పాటల రచయితగా నంది పురస్కారం, డాక్టర్ బోయి భీమన్న జీవన సాఫల్య పురస్కారం. ఆంధ్ర, కాకతీయ, డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్, మీరట్ నాగార్జున విశ్వవిద్యాల యాల నుంచి గౌరవ డాక్టరేట్లను పొందారు. వివిధ ప్రక్రి యల్లో 95కి పైగా పుస్తకాలు రాయగా, సినిమాలకు 3500లకు పైగా పాటలు రాశారు. సినారె సాహి త్యంపై పలు కోణాల్లో తొమ్మిది మంది పీహెచ్‌డీలు చేసి డాక్టరేట్ అందుకోగా, 19మంది ఎంఫిల్ చేశారు. సినారె గ్రంథాలు పలు భాషాల్లోకి అనువాదం జరిగాయి. సినారె హిందీ, ఉర్దూ భాషాల్లో కూడా కవితలు రాశారు.

కుటుంబ నేపథ్యం...

వేములవాడ మండలం హన్మాజీపేట గ్రామంలో జులై 29, 1931లో సినారె జన్మిం చారు. తల్లిదండ్రులకు ఒక్కగానొక్క కొడుకు సినారె. కుటుంబపరంగా భూస్వామ్య వారసత్వమైన ఆ మనస్తత్వం ఇంట్లో ఎవరికి లేదు. తండ్రి నాగలి పట్టి దున్నేవాడు. సినారె మూడో తరగతి వరకు ఊళ్లోనే చదువుకున్నా నాలుగోవ తర గతికి సిరిసిల్ల మానేరు ఒడ్డుకు చేరుకు న్నారు. పొరు గూరికి పంపించి చదివించడం తల్లి బుచ్చమ్మకు ఇష్టం లేకపోయినా తండ్రి మల్లారెడ్డి ప్రోత్సాహంతో ఉన్నత చదువులు చదివారు. సినారెను తండ్రి తహసీ ల్ కార్యాలయంలో క్లర్క్, నాయబ్, తహసీల్దార్‌గా చూడాలని కోరుకున్నాడు. తండ్రి ఇష్టానికి మించి తహసీల్దార్ కాక అంతర్జాతీ య స్థాయికి ఎదిగాడు.

మానేరు ఇసుక తిన్నెలపై అక్షర ప్రవాహం..

సిరిసిల్ల మానేరు తీరాన ప్రాథమిక విద్యను, కరీం నగర్‌లో ఉన్నత పాఠశాల విద్యను అభ్యసించి పై చదువులకు హైదరాబాద్‌కు చేరుకున్నారు. చాదర్ ఘాట్ కళాశాలలో ఇంటర్మీడియేట్, ఉస్మానియాలో బీఏ ఉర్దూ మీడియంలోనే పూర్తిచేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచే తెలుగు సాహిత్యంలో పోస్టు గ్రాడ్యుయేట్, డాక్టరేట్ పొందారు. శ్రీకృష్ణదేవరాయ ఆంధ్ర భాషానిలయంలో అనేక గ్రంథాలను చదివారు. 'నన్ను దోచుకుందువటే వన్నెల దొరసాని'... అంటూ సినీ కళా పరిశ్రమలో తన కలం నుంచి జాలువారిన తొలిపాటకు 58 ఏళ్లు నిండాయి. పల్లె నాకు పాటను ఇచ్చింది. పట్నం నాకు మాటను ఇచ్చింది అంటూ డాక్టర్ సినారె పాటకు మాటకు ఉన్న అనుబంధాన్ని చెబుతూ మట్టి వాసనలు వినిపించే జానపదాలు.. రాగాలతో పాటల చెలికాడుగా నిలిచిపోయాడు.



హన్మాజీపేటలో సినారె స్మృతివనం

బస్‌పాస్ చార్జీల పెంపు ఉపసంహరించుకోవాలి



వినతి పత్రం అందిస్తున్న ఏఐఎస్‌ఎఫ్ నాయకులు

భగత్‌నగర్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల బస్ పాస్ చార్జీల పెంపును ఉపసంహరించుకోవాలని కోరుతూ ఆర్టీసీ కరీంనగర్ రీజినల్ మేనేజర్ రాజుకు ఏఐఎస్‌ఎఫ్ నాయకులు బుధవారం వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామారపు వెంకటేష్, మచ్చ రమేష్ మాటా డుతూ రాష్ట్రంలో విద్యార్థుల బస్ పాస్ చార్జీలను పెంచుతూ తీసుకున్న నిర్ణ యాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాల న్నారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు కేశబోయిన రాముయాదవ్, నగర నాయ కులు పవన్‌కళ్యాణ్ తదితరులు పాల్గొ న్నారు.

హుజూరాబాద్: రాష్ట్రంలో ఆర్టీసీ.. విద్యార్థుల బస్‌పాస్ చార్జీలను పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ఏఐఎస్‌ఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు వేణుగోపాల్, రోహిత్ అన్నా రు. బుధవారం హుజూరాబాద్ డిపోమేనే జర్ రవీంద్రనాథ్‌కు వినతిపత్రం అందజే శారు. రాష్ట్రంలో 10లక్షలకు పైగా పేద, మధ్యతరగతి, గ్రామీణప్రాంత విద్యార్థులపై పెను భారం పడుతుందన్నారు. ప్రభుత్వం ఇప్పటికే స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ బస్‌పాస్ చార్జీలను పెంచడం సరికాదన్నారు. వెంటనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో నాయకులు గణేష్, రాజు తదిత రులు పాల్గొన్నారు.

'అడ్లూరి'కి ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖలు

- ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్

జగిత్యాల, మే 11 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లాకు చెందిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, దివ్యాంగులు, వృద్ధులు, ట్రాన్స్‌జెండర్ సంక్షేమ శాఖలు కేటాయిస్తూ ప్రభుత్వ చీఫ్ సెక్రెటరీ రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన ముగ్గురు కొత్త మంత్రులకు శాఖలు కేటాయిస్తూ సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు జీవో నంబర్ 131 ద్వారా ఉత్తర్వులు వెలువడ్డాయి. బీఆర్ఎస్ హయాంలో జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజక వర్గానికి చెందిన కొప్పుల ఈశ్వర్ సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. అయితే జగిత్యాల జిల్లాకు మరోమారు సంక్షేమ శాఖ దక్కడం, అందులోనూ ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ప్రాతినిత్యం వహిస్తున్న ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు దక్కడం విశేషం. గత ప్రభుత్వ హయాంలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, దివ్యాంగులు, వృద్ధులు, ట్రాన్స్‌జెండర్స్ సంక్షేమ శాఖ మంత్రిగా కొప్పుల ఈశ్వర్ వ్యవహరించగా, ప్రస్తుతం అడ్లూరి లక్ష్మణ్‌కు అదే సంక్షేమ శాఖ కేటాయించడం యాదృశ్చికమైనప్పటికీ ఒకే నియోజకవర్గానికి రెండు పర్యాయాలు మంత్రి పదవి, అవే శాఖల కేటాయింపు జరగడంతో రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈనెల 8వ తేదీన మంత్రిగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పదవీ ప్రమాణ స్వీకారం చేయగా బుధవారం శాఖలు కేటాయించారు.



అడ్లూరి లక్ష్మణ్ కుమార్

చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలి



దంపతులకు శిశువును దత్తత ఇస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ అర్బన్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మహిళాభివృద్ధి, శిశుసంక్షేమశాఖ పరిధిలోని కరీం నగర్ శిశుగృహంలో పెరుగుతున్న 11నెలల ఆడ శిశువును బుధవారం తమిళనాడుకు చెందిన పిల్లలు లేని దంపతులకు దత్తత ఇచ్చారు. ఈ సందర్భంగా కాన్ఫరెన్స్‌హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఇందుకోసం జిల్లా పరిషత్ కార్యాలయ భవనంలోని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలన్నారు. జిల్లా సంక్షేమఅధికారి సరస్వతి, డీసీపీవో పర్వీన్, పీవో తిరుపతి, శిశుగృహం మేనేజర్ తేజస్వి, రాజేష్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో సౌకర్యాలు కల్పించాలి

సుభాష్‌నగర్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో సౌక ర్యాలు కల్పించాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ డిమాండ్ చేశారు. బుధవారం కరీంనగర్ లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలోమాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వపాఠశాలలు, కళాశాలల్లో సౌక ర్యాలు లేవనిఆరోపించారు. ప్రైవేటు పాఠ శాలలు, కళాశాలలు ప్రభుత్వ నిబంధనలు పాటించడంలేదని మండిపడ్డారు. విద్యను వ్యాపారంగామార్చి అధికఫీజులు వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రభు త్వం వెంటనే తనిఖీలు చేపట్టాలని, నిబంధ నలు పాటించని పాఠశాలలు, కళాశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కాశిపాక అజయ్, రాష్ట్రఉపాధ్యక్షుడు కారుకూరి శ్రీని వాస్, రాష్ట్ర మహిళాఉపాధ్యక్షురాలు మీరి యా, నగరఅధ్యక్షురాలు స్వాతి, మంచిర్యాల జిల్లా అధ్యక్షురాలు కవిత, రాజన్నసిరిసిల్ల జిల్లా అధ్యక్షురాలు బైరి పద్మ పాల్గొన్నారు.

యూరియా ఉత్పత్తికి సన్నద్ధం

- ఆర్‌ఎఫ్‌సీఎల్‌లో లైట్ అప్
- 13నాటికి అమ్మోనియా ఉత్పత్తి
- తెలంగాణ రైతాంగానికి ఊరట

కోల్‌సిటీ, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్(ఆర్‌ఎఫ్‌సీఎల్)లో వార్షిక మరమ్మతులు పూర్తయి లైట్ అప్ జరిగింది. రెండు రోజుల క్రితం ఈ ప్రక్రియను ప్రారంభిం చారు. 13నాటికి అమ్మోనియా ఉత్పత్తి ప్రారంభం కానున్నది. యూరియా కొరతతో ఇబ్బంది పడుతున్న తెలంగాణకు ఆర్‌ఎఫ్‌సీఎల్ వార్షిక మరమ్మతులు పూర్తి చేసుకుని ఉత్పత్తి దశలోకి ప్రవేశపెట్టడం ఊరటనిచ్చినట్లయ్యింది. కీలకమైన హెచ్‌టీఆర్‌ను బైపాస్ చేసి మరమ్మ తులు పూర్తి చేశారు. 3500టన్నుల సామర్థ్యం గల ఆర్‌ఎఫ్ సీఎల్ హీట్ ట్రాన్స్‌ఫర్ రిఫార్మర్ (హెచ్‌టీఆర్)ను బైపాస్ చేయడం వల్ల కొంత ఉత్పత్తి తగ్గనున్నది. గత ఏడాది ఆర్‌ఎఫ్‌సీఎల్ నుంచి తెలంగాణకు 5లక్షల టన్నులయూరియా సరఫరా జరిగింది. ఈ సారి కూడా అదేస్థాయిలో సరఫరా చేసేందుకు కసరత్తు చేస్తు న్నారు. తెలంగాణ రాష్ట్ర అవసరాల్లో 30శాతంకు పైగా ఆర్‌ఎఫ్‌సీఎలే తీర్చుతుంది. హెచ్‌టీఆర్ బైపాస్‌తో రోజుకు 300నుంచి 350టన్నుల ఉత్పత్తి తగ్గే అవకాశం ఉంది. సరాసరిరోజుకు 3500టన్నుల ఉత్పత్తి జరుగ నున్నది. తెలంగాణలో యూరియా నిల్వలు తక్కువగా ఉండడం, కేంద్రం సరిపడా సరఫరా చేయడంలేదు. ఇదే క్రమంలో ఆర్‌ఎఫ్‌సీఎల్‌లో మే నెల6వతేదిన ప్లాంట్‌లో ఉత్పత్తి నిలిపివేశారు. జూన్6న ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించు కున్నా సాధ్యపడలేదు. మూడు రోజుల ఆలస్యంతో లైట్‌అప్ చేశారు. 14తరువాత యూరి యా ఉత్పత్తి జరిగే అవకాశం ఉంది.కేంద్రప్రభుత్వం కూడా తెలంగాణలో యూరియా కొరతదృష్ట్యా ఆర్‌ఎఫ్‌సీఎల్ నుంచి యూరియా సరఫరా చేయాలని ఆదేశాలు జారీచేసిం ది. ఈ క్రమంలో రైల్వేశాఖతో కూడా రేకుల విషయం లోఆర్‌ఎఫ్‌సీఎల్ సంప్రదింపులు జరిపింది. ఈనెల 16 నుంచి అవసర మైన రేకులను అందుబాటులో ఉంచనున్నారు. తెలం గాణలో జూన్, జూలైలో 1లక్ష టన్నుల యూరియా సరఫరా చేసేలా ప్రణాళికలు చేస్తున్నారు. రెండు రోజులకు మూడు రేకుల చొప్పున సరఫరా కాను న్నది. మొదట ఆదిలాబాద్, నిజామాబాద్, ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాలకు యూరియా సరఫరా చేయనున్నారు. ఈ జిల్లాల్లో పంటలు ముందుగా వేసే అవకాశం ఉండడంతో ప్రాధాన్యత క్రమంలో సరఫరా చేస్తారు. రాష్ట్ర వ్యవసాయశాఖ కూడా ఎప్పటికప్పుడు ఆర్‌ఎఫ్‌సీఎల్ యాజమాన్యాన్నిసంప్రదిస్తుంది. ఇప్పటికే వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపిని రాష్ట్ర ప్రభుత్వం ఢిల్లీకి పంపింది. అదనపు కోటా కేటాయించాలని ఒత్తిడి పెడుతుంది. ఇప్పటికేనాట్లు వేసి సీజన్ మొదలవుతున్న పరిస్థితుల్లో రైతాంగానికి యూరియా కొరత ఆందోళన కలిగింది. ఆర్‌ఎఫ్‌సీఎల్‌లో ఉత్పత్తి ప్రారంభవుతుండ డంతో ఊరట కలుగనున్నది.



ఆర్‌ఎఫ్‌సీఎల్

ప్రభుత్వ లక్ష్యం.. ఆరోగ్య తెలంగాణ

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



భీమారంలో ఆస్పత్రి భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

భీమారం, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. త్వరలోనే భీమారం మండల కేంద్రంలో ప్రభుత్వ పక్కా భవనాల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. భీమారం మండల కేంద్రంలో బుధవారం రూ.కోటి 43 లక్షల నిధులతో 30 పడకల ఆస్పత్రి నిర్మాణం కోసం విప్ భూమి పూజ నిర్వహించారు. అనంతరం 97 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు, 27 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, నాయకులు బక్కూరి నరేష్, ఉత్కం శంకర్ గౌడ్, చెక్కపెల్లి సంజీవ్, బొమ్మెన ప్రశాంత్, అంగడి ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జిని ప్రారంభించిన విప్..

మేడిపల్లి, జూన్ 11: మేడిపల్లి మండలంలోని వల్లంపెల్లిలోని కాకతీయ కెనాల్‌పై రూ.2 కోట్ల 50 లక్షలతో నిర్మించిన బ్రిడ్జిని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వల్లంపల్లి వాసులు ఎదురు చూస్తున్న బ్రిడ్జి అందుబాటు లోకి రావడం సంతోషకరం అన్నారు. మేడిపల్లి మండల కేంద్రానికి మంజూరైన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం తర గతులు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని విప్ సూచించారు. కార్యక్రమలో కాంగ్రెస్ నాయకులు రమేష్‌రెడ్డి, నరేష్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వినోద్, బొంగోని రాజా గౌడ్, నాగరాజు, జలందర్, నవీన్‌రెడ్డి, గంగరెడ్డి, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ కళాకారులకు న్యాయం చేయాలి

హుజూరాబాద్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమ కళాకారులకు న్యాయం చేయాలని తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు, రచయిత, గాయకుడు నేర్నాల కిశోర్ అన్నారు. బుధవారం హుజూరాబాద్‌లో ఈనెల15న కరీంనగర్‌లోని కళాభారతిలో ఉదయం 10నుంచి రాత్రి 10గంటల వరకు జరిగే పాటలపల్లకిలో కార్యక్రమ పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక చాలామంది కళాకారులకు న్యాయం జరగలేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కళాకారులను ఆదుకొని ఉద్యోగాలు కల్పించాలన్నారు.

380 రాజన్న కోడెల పంపిణీ

వేములవాడ కల్చరల్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): వేములవాడ రాజరాజేశ్వర స్వామివారి గోశాలలోని కోడెల పంపిణీ కొనసాగుతుంది. కలెక్టర్ సందీప్‌కుమార్‌ఝా ఆధ్వర్యంలో బుధవారం అర్హులైన రైతులకు కోడెలను పంపిణీ చేశారు. ముందుగా దరఖాస్తు చేసుకున్న రైతుల ధ్రువపత్రాలను పరిశీలించి అనంతరం 380 కోడెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజన్న కోడెలను పొందిన రైతులు కోడెల సంరక్షణపై ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. వ్యవసాయ పనులకు మాత్రమే కోడెలను ఉపయోగించుకోవాలని తెలిపారు. రైతులు పొందిన కోడెలు పక్కదారి పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తే కోడెల స్థితిగతులపై ఆరా తీస్తారని చెప్పారు. జిల్లా వ్యవసాయాధికారి, పశువైద్యాధికారితో పాటుగా ఆలయ అధికారులు ఉన్నారు.



కోడెలకు దరఖాస్తు చేసుకున్న రైతుల పత్రాలు పరిశీలిస్తున్న కలెక్టర్

వైభవంగా గోవుల కల్యాణ మహోత్సవం

- ఘనంగా ఏరువాక పౌర్ణమి వేడుకలు

ఓదెల, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని సీతారామచంద్రస్వామి క్షేత్రంలో బుధవారం ఏరువాక పౌర్ణమి సందర్భంగా వృషభ కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వ హించారు. అధికసంఖ్యలో తరలివచ్చిన మహి ళలు మంగళహారతులతో, వేదమంత్రోచ్ఛరణలతో గోమాతలకు కళ్యాణాన్ని నిర్వహించారు. గ్రామం లోని ఆవు, దూడను పెళ్లికూతురుగా, పెళ్లికొడు కుగా వేషధారణతో అలంకరించి, మేళతాళాలతో ఆలయం వరకు శోభయాత్ర నిర్వహించారు. అనంతరం రెండింటికి పంచముఖ హనుమాన్ పీఠం పరబ్రహ్మ నందగిరి స్వామి సమక్షంలో వివాహ తంతును నిర్వహించారు. కల్యాణాన్ని గ్రామస్థులు ఆసక్తిగా తిలకించారు.



ఓదెల సీతారామచంద్రస్వామి ఆలయంలో గోవులకు కల్యాణాన్ని నిర్వహిస్తున్న నందగిరి స్వామి

- ఇంటికొక ఆవును పోషించండి..
- పరబ్రహ్మ నందగిరి స్వామి

గ్రామాలు, దేశం సుభిక్షంగా, సంపూర్ణంగా ఆరోగ్యంగా ఉండాలంటే ఇంటికొక పాడి ఆవు, గేదెలను పోషించుకోవాలని కరీంనగర్ పంచముఖ హనుమాన్ పీఠం పరబ్రహ్మ నందగిరి స్వామి అన్నారు. గోమాతల కళ్యాణ మహోత్సవం పూర్తి అనం తరం నందగిరిస్వామి మాట్లాడుతూ, గోవుల పంచమూత్రా లను ఎవరైతే ఉపయోగిస్తారో ఆఇంటిలో ఎలాంటి అనారోగ్యం దరిచేరదన్నారు. స్వచ్ఛమైన ఆవుపాలు ఆరోగ్యాన్ని ప్రసాదిస్తా యన్నారు. కార్యక్రమంలో నల్ల ఫౌండేషన్ అధ్యక్షుడు నల్ల మనోహర్‌రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, అలాగే ఆర్‌ఎస్‌ఎస్, హిందువాహిని, చిరుతలరామాయణ భక్తబృందం, భ్రమరాం బిక సేవాసమితిసభ్యులు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు సన్మానం

జగిత్యాల, మే 11 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను బుధవారం మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. పట్టణంలోని ఇందిరా భవన్ కాంగ్రెస్ కార్యాలయానికి వచ్చిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను పూలమాలలు, శాలువలతో సత్కరించారు. అనంతరం తేనీటి విందును సేవించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన పలు విషయాలపై కొద్దిసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏరువాక పౌర్ణమి వేడుకలు

జగిత్యాల క్రైం, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) :జగిత్యాల జిల్లా కేంద్రంలోని చింతకుంట చెరువు సమీపంలో ఉన్న శ్రీ సూర్య భగవాన్ ధన్వంతరీ దేవాలయంలో ఏరువాక పౌర్ణమి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వేద పండితుల ఆధ్వర్యంలో ఆరోగ్య హోమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రాజన్న తదితరులు ఉన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ

పెగడపల్లి, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): పెగడపల్లి మండలం లోని పలు గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఎంపీడీవో ఎ.శ్రీనివాస్ రెడ్డి , మార్కెట్ చైర్మన్ బుర్ర రాములు గౌడ్‌లు బుధవారం వేర్వేరుగా శంకుస్థాపన చేశారు. మండలంలోని అయిత్‌పల్లి, సుద్దపల్లి, కీచులాటపల్లి, రాములపల్లి గ్రామాలలో ఇండ్లు మంజూరైన లబ్దిదారుల ఇంటి నిర్మాణ పనులకు భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమాలలో నాయకులు సంధి మల్లారెడ్డి, కడారి తిరుపతి, అమిరిశెట్టి లక్ష్మీనారాయణ, స్వామి, మహేందర్, రాంరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు నదీమ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

వెల్గటూర్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఇండో-నేపాల్ అంతర్జాతీయ టోర్నమెంట్‌లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన బ్రిలియంట్ మోడల్ స్కూల్ విద్యార్థులు వెల్గటూర్ బ్రాంచ్ ఎస్. రుతిక, మేదరిపేట్ బ్రాంచ్ వెలిది ధనుష్ లను బ్రిలియంట్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మన్ సిరిపురం సత్యనారాయణ బుధవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో రాణించి 'హై రేంజ్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్' సాధించి పతకాలు సాధించడం గొప్ప విషయమన్నారు.

విద్యార్థులకు యూనిఫాంలు సిద్ధం

- మహిళా సంఘాలకు కుట్టు పని బాధ్యతలు ● ఒక్కో జతకు రూ.75 చెల్లింపు
- 1,144 మంది మహిళా సంఘ సభ్యులకు లబ్ధి ●పాఠశాలల ప్రారంభం రోజే విద్యార్థులకు అందజేసేలా ప్రణాళిక

వెల్గటూర్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్కూళ్ల ప్రారంభంలోనే నూతన యూనిఫాం అందించేందుకు అధికారులు ప్రణాళికలు రూపొందించారు. రాష్ట్ర వ్యాప్తంగా గురువారం నుంచి పాఠశాలలు పునః ప్రారంభం కానున్న నేపథ్యంలో యూనిఫాంలు సిద్ధం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఏటా ఉచితంగా రెండు జతల యూనిఫాం పంపిణీ చేస్తున్నారు. యూనిఫాం కుట్టు పనులను ఈ ఏడాది నుంచి స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగించారు.


వెల్గటూర్‌లో యూనిఫాంలు ఎంఆర్‌సీకి అందజేస్తున్న సిబ్బంది

● తీరనున్న సమస్య

గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో యూనిఫాం సమస్య తీవ్రంగా ఉండేది. కాంట్రాక్టర్లకు కుట్టు పని బాధ్యతలు అప్పగించడంతో పాఠశాలలు ప్రారంభమై నెలలు గడిచినా సరిపడా యూనిఫాంలు అందేవి కాదు. అంతే కాకుండా కొలతల్లో హెచ్చు తగ్గులు ఉండడంతో వాటి వల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ సమస్యను అధిగమించేందుకు అధికారులు విద్యాశాఖ ఆధ్వర్యంలోనే వస్త్రాలను కొనుగోలు చేసి యూనిఫాం కుట్టే పనులను మహిళా సంఘాల సభ్యులకు అప్పగించారు. ఫిబ్రవరిలోనే వీఓఏలు, ప్రధానోపాధ్యాయుల చొరవతో విద్యార్థుల కొలతలు సేకరించారు. కుట్టు పనులను ఐకేపీ అధికారులు, విద్యాశాఖ అధికారులు ప్రత్యేకంగా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

● 57,552 మంది విద్యార్థులకు..

జిల్లాలోని 25,845 బాలురు, 30,991 మంది బాలికల కు యూనిఫాంలు అందజేయనున్నారు. బాలురకు రెడ్, యాష్ కలర్ చెక్స్ షర్టులు, మెరూన్ కలర్ నిక్కర్, ప్యాంట్‌లు ఉండేవిధంగా నిర్ణయించారు. బాలికలకు కూడా రెడ్, యాష్ కలర్ చెక్స్ షర్టులు, మెరూన్ కలర్ తో షూటింగ్స్ కుట్టే విధంగా నిర్ణయించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీ, మోడల్ స్కూళ్లలో విద్యార్థులందరికీ యూనిఫాంలు అందజేనున్నారు. ఒకటి నుంచి 3వ తరగతి చదివే బాలికలకు బాడీ ఫ్రాక్, షర్టు అందిస్తారు. 4,5 తరగతులు చదివే బాలికలకు స్కర్ట్, షర్ట్ అందజేస్తారు. ప్రభుత్వం విద్యార్థుల యూనిఫాం కుట్టు కూలి రూ.75 నిర్ణయించింది. యూనిఫాంలు కుట్టడం ద్వారా 1,144 మంది మహిళలు ఉపాధి పొందుతున్నారు.

సకాలంలో పంపిణీ
-ఏపీఎం చంద్రకళ



మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫాంలు సకాలంలో అందజేస్తాం. విద్యార్థులకు సంబంధించిన దుస్తులను కుట్టాల్సిన బాధ్యతను మహిళా సంఘాలకు అప్పజెప్పాం. యూనిఫాంలు కుట్టడం పూర్తయ్యాయి. ఇప్పటికే ఎంఆర్సీకి అందజేశాం.

పాఠశాలల ఆవరణలో పరిశుభ్రత పాటించాలి

వెల్గటూర్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): పాఠశాలలు పునః ప్రారంభం కానున్న నేపథ్యంలో పాఠశాలల్లో శుభ్రత పాటించాలని తహశీల్దార్ శేఖర్ సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం కస్తూరిబా గాంధి బాలికల విద్యాలయంలో ఎంఈవో ప్రభాకర్‌తో కలిసి తనిఖీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ వెంకటేష్, కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు.

●కోరుట్ల: పాఠశాలలు అవరణలు పరిశుభ్రంగా ఉంచాలని మండల విద్యాధికారి నరేశం, ప్రైమరి హెల్త్ కేంద్రం డాక్టర్ అనిల్‌లు అన్నారు. బుధవారం పట్టణంలోని బాలికల పాఠశాలలో కోరుట్ల మండల స్థాయి ప్రాథమిక ప్రధానోపాధ్యాయులు, పారిశుధ్య సహాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. కార్యకమంలో మండల నోడల్ అధికారి మర్గం రాజేంద్రప్రసాద్, కాంప్లెక్ ప్రధానోపాధ్యాయులు ఆనంద్ రావు, శ్రీనివాస్, నల్ల భూమయ్య, కృష్ణమోహన్ రావు, ఆర్‌పీ శ్రావణ్ పాల్గొన్నారు.

●పెగడపల్లి: మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరంగా భోజనం వడ్డించాలని పెగడపల్లి ఎంపీడీవో ఎ.శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పెగడపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు.

●రాయికల్: రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, పారిశుద్ధ్య కార్మికులకు పాఠశాలల్లో చేపట్టాల్సిన పరిశుభ్రత, పారిశుద్ధ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. మండల విద్యాధికారి రాఘవులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు బోగ రమేష్, ఉపాధ్యాయులు, సీసీవో వెంకటేశ్వర్ రావు, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

శిశు మందిర్ క్రమశిక్షణకు మారుపేరు

కోరుట్ల, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : శిశు మందిర్ క్రమశిక్షణకు మారుపేరని విద్యా భారతి దక్షిణ భారత కార్యదర్శి సుధాకర్ రెడ్డి అభిప్రాయ పడ్డారు. బుధవారం పట్టణంలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో డాక్టర్ వేముల ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన పాఠశాల సమావేశంలో విద్యా భారతి దక్షిణ భారత సంఘటన కార్యదర్శి సుధాకర్‌రెడ్డి పాల్గొని నూతనంగా నిర్మాణం చేసిన అదనపు తరగతి గదులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘటన కార్యదర్శి సుదాకర్ రెడ్డి మాట్లాడారు. మన సంస్కృతి సంప్రదా యాలు, దేశ భక్తి మిళితం చేసి విద్యా బోధన జరుగుతుంది శిశుమందిర్ పాఠశాలలోనే అని అన్నారు.

పాఠశాల అభివృద్ధికి చేయూత

శిశుమందిర్ పాఠశాల అభివృద్ధికి పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు ఆర్థిక చేయూతను అందించారు. వనతడుపుల రవీకుమార్, రేగుంట రాజేంద్ర ప్రసాద్ రూ. 1లక్ష, ఇందూరి సత్యం రూ 50,000లు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది బోడ్డ శ్రీనివాస్, పూర్వ ప్రధానోపాధ్యాయుడు బండారి కమలాకర్, పాఠశాల ప్రబంధ కారిణి, సమితి సభ్యులు డాక్టర్ వేముల రవికిరణ్, వడ్డ కొండ రాజగంగాధర్, చెటుపల్లి శంకర్, వనపర్తి చంద్రమోహన్, ఎలిమిల్ల మనోజ్ కుమార్, అందె శివప్రసద్, నీలి శ్రీనివాస్, ముదిగొండ రాజేశం, బీమనాతి రాజ గంగారాం, పిస్క రమేష్, కొండబత్తిని అమర్ నాథ్, కొత్త సందీప్, తాటికొండ విశాల్‌లు పాల్గొన్నారు.

గీత కార్మికుల సంక్షేమానికి చర్యలు

జగిత్యాల రూరల్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కటమయ్య రక్షణ కిట్లను పంపిణీ చేసిందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం జగిత్యాల అర్బన్ మండలం హస్నాబాద్‌లో ఆరు లక్షల రూపాయలతో నిర్మించిన గౌడ సంఘం భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూచల్‌గల్ వ్యవసాయ మార్కెట్‌లో 2 కోట్లతో సిసిరోడ్, దాన్యం ఆరబెట్టేందుకు ఫ్లోరింగ్ పనులు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ విజయలక్ష్మీ, డిఈ మిలింద్, మాజీ ఎంపిటిసి దమ్మ మల్లారెడ్డి, గౌడ సంఘం అధ్యక్షులు వెంకట రాజం, సుగుణాకర్ రావు, భీమారావు, దూడ వెంకటేష్, వావిలాల నవీన్, ధర్మరాజు, పూర్ణచందర్ రావు పాల్గొన్నారు.


గౌడ సంఘం భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

చదువు 'కొనే'దెలా..!

(ఐదో పేజీ తరువాయి)

నిమిత్తం స్కావెంజర్‌లను నియమించాల్సిన ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడంతో పాఠశాలల్లో పరిశుభ్రత పరిస్థితి ప్రహసనంగా మారింది. పంచాయితీ, మున్సిపల్‌లకు పారిశుధ్య బాధ్యతలు అప్పగించినా ఆశించిన స్థాయిలో ఫలితం లేకుండా పోయింది. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని విద్యార్థులు, పోషకులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.

ధర్నాలు చేస్తే తప్ప స్పందించడం లేదు
-అక్రమాలిక్, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి



ప్రైవేట్ పాఠశాలలపై విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కొరవడింది. పాఠశాలల్లో పుస్తకాల విక్రయాలు, గుర్తింపు లేని పాఠశాలలపై సమాచారం ఉన్నా విద్యాశాఖ అధికారులు స్పందించడం లేదు. విద్యార్థి సంఘాలుగా తాము వెళ్లి ధర్నా చేస్తే తప్ప స్పందించడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించాలి.

స్కావెంజర్లను నియమించాలి
-బోయినిపెల్లి ఆనందరావు, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు



ప్రభుత్వ పాఠశాలల్లో పరిశుభ్రత ప్రధాన సమస్యగా మారింది. స్కావెంజర్లు లేకపోవడంతో పాఠశాలల్లో ఇబ్బందులు పడుతున్నాం. స్కావెంజర్ల నియామకం చేపట్టి పాఠశాలకు ఒక స్కావెంజర్ ఉండేలా, విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్నచోట ఇద్దరు స్కావెంజర్‌లను నియమించాలి. కావున ప్రభుత్వం స్కావెంజర్‌ల నియామకానికి చొరవచూపాలి.

నిబంధనలు పాటించకుంటే చర్యలు
-రాము, జిల్లా విద్యాధికారి



జిల్లాలోని పాఠశాలల నిర్వహణ తీరును నిరంతరం పర్యవేక్షిస్తున్నాం. నిబంధనలు పాటించని పాఠశాలలపై ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం. బడిబాట కార్యక్రమం జిల్లాలో విజయవంతంగా నడుస్తోంది. ఎక్కడైనా అలసత్వం ప్రదర్శించినట్లు మా దృష్టికి వస్తే విచారించి చర్యలు తీసుకుంటాం. ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు.

ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి

-డీఎంహెచ్‌వో ప్రమోద్‌కుమార్

జగిత్యాల అర్బన్/మల్యాల, జూన్ 11(ఆంధ్రజ్యోతి): ప్రతి వ్యక్తి తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని జిల్లా వైద్యాధికారి డా.ప్రమోద్ కుమార్ సూచించారు. నూకపల్లి అర్బన్ కాలనీలో బుధవారం సమీకృత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పాల్గొన్న డీఎంహెచ్‌వో మాట్లాడుతూ వర్షాకాలంలో పరిసరాల పారిశుద్యంలో బాగంగా ఆరుబయట చెత్త లేకుండా, నీటి నిల్వలు ఉంచకూడదని కాలనీ వాసులతో అన్నారు. కాలానుగుణం వ్యాధులు ప్రబలకుండా నివారణ చర్యలు పాటించాలని పేర్కొన్నారు.

వైద్య శిబిరంలో టీబీ, హెచ్‌ఐవీ, డయాబెటిస్, బీపీ తదతర వైద్య పరీక్షలు నిర్వహించగా సుమారు 300మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరంలో ఉప వైద్యాధికారి డాక్టర్ ఎస్.శ్రీనివాస్, మండల వైద్యాధికారి మౌనిఖ, వైద్యులు సౌజన్య, వైద్య సిబ్బంది సుస్మిత, ప్రకాష్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి అడ్లూరికి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

ధర్మపురి, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర నూతన మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను బుధవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిశారు. రాష్ట్ర మంత్రిగా పదవీ స్వీకార ప్రమాణం చేసిన అనంతరం ధర్మపురి పట్టణానికి విచ్చేసిన మంత్రి లక్ష్మణ్‌కుమార్‌ను ఆయన మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందించి అభినందనలు తెలిపారు. ధర్మపురి ఎమ్మెల్యే అయిన లక్ష్మణ్‌కుమార్ మంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం చేయడం ఆనందంగా ఉందని ఆయన పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా మంత్రి లక్ష్మణ్‌కుమార్ ఆధ్వర్యంలో మరింత ప్రగతి పథంలో పయనిస్తుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అభివృద్ధి అంశాలు, సంక్షేమ కార్యక్రమాల అమలుపై మంత్రితో జిల్లా కలెక్టర్ చర్చించారు. మంత్రి లక్ష్మణ్‌కుమార్‌ను జిల్లా విద్యాధికారి రాము మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు


లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలు అందజేస్తున్న మంత్రి అడ్లూరి

గొల్లపెల్లి, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): అర్హులందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తారని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. రాష్ట్ర మంత్రిగా భాద్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా ధర్మపురి నియోజక వర్గంలోని గొల్లపల్లి మండల కేంద్రానికి వచ్చిన మంత్రి పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం ఇసుక, స్టీల్ ధరలు తగ్గేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా మంత్రిని కాంగ్రెస్ పార్టీ శేణులు ఘనంగా సన్మానించాయి. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సత్యప్రసాద్, ఆర్డీఓ మదుసూదన్, ఎఎంసి చైర్మన్ సంతోష్, వైస్ చైర్మన్ రాజిరెడ్డి, పార్టీ అధ్యక్షులు నిశాంత్ రెడ్డి గౌతం రాజు, గంగాధర్, రాజ్యలక్ష్మి, తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా బోనాల పండుగ

మల్లాపూర్, జూన్, 11 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ముత్యంపేట గ్రామంలోని గంగపుత్రులు బుధవారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ముత్యంపేట శివారున గల పెద్ద చెరువు గట్టుపై గల గంగమ్మ ఆలయంలో ఉదయం నుంచి పలువురు భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. ప్రత్యేకంగా తయారు చేసిన బోనాలతో గ్రామ ప్రధాన విధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంగపుత్రులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువుల వినియోగంతో అధిక దిగుబడులు

కొడిమ్యాల, జూన్11 (ఆంధ్రజ్యోతి): సేంద్రియ ఎరువుల వినయోగంతో రైతులు అధిక దిగుబడులు పొందవచ్చునని మండల వ్యవసాయ అధికారి పి. జ్యోతి అన్నారు. బుధవారం మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫామింగ్ కార్యక్రమంలో భాగంగా ప్రకృతి, సేంద్రీయ ఎరువుల వినియోగంతో సాగు చేసె వ్యవసాయంపై ఏవో రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జనవికాస ఎన్జీవో రాజు, ఏఈవో శ్రీలత, మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నరేందరెడ్డి, రైతు నాయకులు చల్ల శ్రీనివాసరెడ్డి, పలువురు రైతులు పాల్గొన్నారు.

పంటల మార్పిడితో అధిక దిగుబడులు

కోరుట్ల రూరల్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : రైతులు పంటల మార్పిడిపై అవగాహన పెంపొందించుకోవాలని ప్రాంతీయ వ్యవసాయ పరిశోదన స్థానం జగిత్యాల శాస్త్రవేత్తలు డాక్టర్ శ్రీనివాస్, రాజని దేవిలు సూచించారు. బుధవారం మండలంలోని అయిలాపూర్ గ్రామంలో మండల వ్యవసాయ శాఖ అధికారి నాగమణి ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో శాస్త్రవేతలు డాక్టర్ శ్రీనివాస్, రాజని దేవి రైతులకు పంట సాగుపై అవగాహన కల్పించారు. పంటల సాగుపై రూపొందించిన కరపత్రంను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ కొనుగోలు చేసిన విత్తనాలు రశీదులను భద్రపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీహరిలతో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.

అమ్మ మాట-అంగన్‌వాడీ బాటపై అవగాహన ర్యాలీ

●కోరుట్ల, జూన్11 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని ఖాజీపూర్ ప్రాంతంలో బుధవారం ఐసిడిఎస్ సూపర్ వైజర్ భారతి, అంగన్ వాడి టీచర్ రాజమణి అద్వర్యంలో అమ్మ మాట- అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో నిర్వహించి కాలనీ వాసులకు అవగాహన కల్పించారు. ఈ సదర్బంగా అంగన్ వాడి కేంద్రంలో ప్రభుత్వం కిశోర బాలలకు అందించే పోష్టికాహారం, విద్యా భోదనపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా గంగాభవానిలతో పాటు కాలనీ వాసులు, కిశోర బాలలు పాల్గొన్నారు.



మెట్లచిట్టాపూర్‌లో ర్యాలీ చేస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది, విద్యార్థులు

●మెట్‌పల్లి రూరల్: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించడం జరుగుతుందని మెట్‌పల్లి మండల సూపర్ వైజర్ షమీనాసుల్తానా అన్నారు. బుధవారం మండలంలోని మెట్లాచిట్టాపూర్ గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు.

●కథలాపూర్: మండలంలోని అంభారిపేట గ్రామంలో మహిళ శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో అమ్మ మాట అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ స్రవంతి, అంగన్ వాడి టీచర్ పాల్గొన్నారు.

●జగిత్యాల రూరల్: జగిత్యాల రూరల్ మండలంలోని జాబితాపూర్‌లో బుధవారం అమ్మమాట అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని జగిత్యాల ఐసీడీఎస్ పొలాస సెక్టార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో మదర్స్ కమిటీ సభ్యులు, స్వశక్తి సభ్యులు అంగన్‌వాడీ టీచర్లు స్వరూపరాణి, జమున, కళావతి ఆయాలు పాల్గొన్నారు.

●కొడిమ్యాల : మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలలో తప్పనిసరిగా నమోదు చేయించాలని ఐసీడీఎస్ మల్యాల ప్రాజెక్ట్ సీడీపీవో వీరలక్ష్మీ అన్నారు. బుధవారం మండలంలోని నల్లగొండ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలలో అమ్మ మాట అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని సీడీపీవో వీరలక్ష్మీ, మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలలో ఏసీడీపీవో అరవింద నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో సూపర్‌వైజర్లు జి. ఉమా, సుధారాణి, అంగన్‌వాడీ టీచర్లు విజయలక్ష్మీ, సుజాత, కాంతమ్మ, హసీనాబేగం, స్వప్న, మమత, అర్చన, లావణ్య, అనసూయ, సంఘశీల, నాగేంద్ర, తల్లులు, అంగన్‌వాడీ ఆయాలు పాల్గొన్నారు.

●రాయికల్: మండలంలోని మైతాపూర్, ధర్మాజీపేట గ్రామాల్లో బుధవారం అమ్మ మాట-అంగన్‌వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు పద్మావతి, రాధ, కార్యదర్శి తోపారపు రాజేందర్, హెల్త్ సిబ్బంది హేమలత, ప్రశాంతి, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు మమత, శాంత, పద్మలత, స్రవంతి, కాయితి ప్రమీల, మ్యాకల అనురాధ, ఆశాలు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

●మల్యాల: మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అమ్మ మాట-అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా బుధవారం పోతారంలో ర్యాలీ నిర్వహించారు. చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని, పౌష్టికాహారం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ శారధ, టీచర్లు శ్రీలత, స్వరూపరాణీ పాల్గొన్నారు.

●పెగడపల్లి: అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పెగడపల్లి మండల సూపర్‌వైజర్‌లు సుభద్ర, మహేశ్వరిలు అన్నారు. పెగడపల్లి మండలంలోని ఎల్లాపూర్, ఆరవెల్లి తదితర గ్రామాలలో బుధవారం అంగన్‌వాడీ బడిబాట కార్యక్రమంలో ర్యాలీలు నిర్వహించారు. గర్భిణులు, బాలింతలకు, చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాటీ టీచర్లు సంధ్య, సత్తమ్మ పాల్గొన్నారు.

మంత్రి అడ్లూరికి ఘన సన్మానం

మెట్‌పల్లిటౌన్,జూన్ 10(ఆంధ్రజ్యోతి): నూతన మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను బుధవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు నాయిని సురేష్‌గౌడ్ కలిసి అభినందనలు తెలిపారు. మాజీ పట్టణ అధ్యక్షులు ఎండీ ఖుతుబొద్దీన్ పాషా మంత్రిని కలిసి ఘనంగా సన్మానించారు. జగిత్యాలలో ఆయన మంత్రిని కలిసి అభినందనాలు తెలిపారు.

ఇబ్రహీంపట్నం: నూతన మంత్రి అద్దూరి లక్ష్మణ్ కుమార్ ని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు బుధవారం జిల్లా కేంద్రంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలుతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, మాజీ వైస్ ఎంపీపీ జంగస్వామి, నాయకులు నల్ల రమేష్, మోర్తాటి గంగారెడ్డి, మారుతి తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

సారంగాపూర్, జూన్, 11 (ఆంధ్రజ్యోతి) : భూ భారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ వహీద్దీన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన భూ భారతి రెవెన్యూ సదస్సులో ఆయన పాలొన్నారు. ఈ సందర్భంగా రైతుల వద్ద నుండి దరకాస్తులను స్వీకరించారు. భూ సమస్యలు ఉన్న రైతులు నేరుగా ఈ సదస్సుకు వచ్చి తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు గుర్రాల రాజేందర్‌రెడ్డి, కోంఢ్ర రాంచందర్‌రెడ్డి, గంగారెడ్డి, నాయకులు కొక్కు గంగారాం,గంగారెడ్డి, ఆర్ఐ వెంకటేష్, సిబ్బంది, రాజేష్, మల్లేష్, రైతులు పాల్గొన్నారు.

●రాయికల్: మండలంలోని మైతాపూర్, ధర్మాజీపేట గ్రామాల్లో బుధవారం భూ భారతి రెవెన్యూ సదస్సును రెవెన్యూ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన తహసీల్దార్ నాగార్జున ప్రజల వద్ద నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.


దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్ నాగార్జున

వరుణ యజ్ఞం

ధర్మపురి, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి మండలంలోని తీగలధర్మారం గ్రామంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా బుధవారం వరుణ యజ్ఞం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వర్షాలు విస్తారంగా కురిసి, పంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ వరుణ దేవుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణ గీతాశ్రమ అధ్యక్షులు వేముల రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ జంగిలి ప్రభాకర్, గందం రమేష్, సుధాకర్‌రెడ్డి, వేముల మల్లేశం, గుర్రం రాములు, ఆకుల లక్ష్మి, జంగిలి లక్ష్మి, నడిగోటి జ్యోతి, వంగపల్లి లక్ష్మి, స్వర్గం సురేందర్, చిగిరి జలపతి తదితరులు పాల్గొన్నారు.

కిట్ల పంపిణీ

రాయికల్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): రాయికల్ పట్టణంలో ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం లబ్ధిదారులకు బుధవారం విశ్వకర్మ యోజన టూల్ కిట్లను బీజేపీ పట్టణ అధ్యక్షుడు కుర్మ మల్లారెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. విశ్వకర్మ యోజన పథకం నిరుపేదలకు వరంలాంటిందని అన్నారు. ఉచితంగా టూల్ కిట్లు ఇచ్చిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి లబ్ధిదారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బన్న సంజీవ్, కడార్ల శ్రీనివాస్, ఆసరి మల్లేష్ యాదవ్, పటేల్ రాము, తోకల శంకర్ పాల్గొన్నారు.

జగిత్యాల టౌన్ సీఐ బాధ్యతల స్వీకరణ

జగిత్యాల క్రైం, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) :జగిత్యాల టౌన్ సీఐగా కరుణాకర్‌ను నియమిస్తూ ఇటీవల పోలీస్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా కరుణాకర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తానని పేర్కొన్నారు.

ఘనంగా గరుడ సేవ

కోరుట్ల, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని వేంకటేశ్వర దేవాలయంలో బుధవారం పౌర్ణమి దినోత్సవంను పురస్కరించుకోని గరుడ సేవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దేవాలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించిన వేదపండితుడు బీర్నంది నర్సింహామూర్తి గరుడ సేవ ఉత్సవాలను జరిపారు.